క్లుప్తంగా

సీహెచ్‌సీగా చర్ల పీహెచ్‌సీ

చర్ల: మండల కేంద్రమైన చర్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ) కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్‌సీ)గా అప్‌గ్రేడ్ అయింది. ఈ మేరకు మంగళవారం తెలంగాణా వైద్య విధాన పరిషత్ కమిషనర్ ఆదేశాల జారీ చేశారు. ఇలా అప్‌గ్రేడ్ అవ్వడం వల్ల ఇప్పటి వరకు వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగిన ఈ ఆస్పత్రి.. ఇకనుంచి తెలంగాణా వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో పనిచేస్తుంది. ఆస్పత్రిలో 30 పడకలు ఏర్పాటు చేసి అన్ని విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులను నియమిస్తారు. వైద్య సేవలు 24 గంటలు అందుబాటులో ఉండేలా సిబ్బంది ఉంటారు.

సుదర్శన హోమం

అన్నపురెడ్డిపల్లి: మండలకేంద్రంలోని బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం శ్రవణ నక్షత్రం సందర్భంగా వైభవంగా సుదర్శన హోమం జరిపించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికి సుప్రభాత సేవ, అర్చనలు, గోత్రనామార్చనలు తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయంలో అర్చకుడు గిరిధరాచార్యుల ఆధ్వర్యంలోని అర్చక బృందం సుదర్శన హోమాన్ని జరిపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి నెలా శ్రవణ నక్షత్రం రోజున ఆలయంలో సుదర్శన హోమం జరపనున్నట్లు ఆలయ మేనేజర్ రమణ తెలిపారు.

గద్దర్ యాది సభ

గుండాల: ప్రజా గాయకుడు గద్దర్ యాది సభను మండల కేంద్రంలో సామాజిక సంఘాలు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర నాయకుడు కొడెం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గద్దర్ తన మాటనే పాటగా మలుచుకుని ప్రజా ఉద్యమాలకు అంకితం చేశాడని అన్నారు. ప్రజాస్వామిక రూపాలను, కళలను, గద్దర్ ఆశయాలను ముందుకు తీసుకపోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో మోకాళ్ల కన్నయ్య, జీవన్, కొడెం రమేష్, రామకృష్ణ, బుజ్జిబాబు, శేఖర్, సాంబయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

గుండాల: వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని, ప్రమాదాల నుంచి రక్షించుకోవాలని సీఐ రవీందర్, ఎస్సై రాజశేఖర్‌లు సూచించారు. మంగళవారం గుండాల పోలీసులు మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్ల వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు.హెల్మెంట్, డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సురెన్సు లేనివాళ్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. అతివేగంగా ప్రయాణం చేయరాదని, మైనర్లు డ్రైవింగ్ చేయరాదని సూచించారు. పాఠశాలకు వెళ్లే పిల్లలను పరిమితికి మించి ఆటోలో తీసురేపోరాదన్నారు.

బీఆర్ఎస్ నాయకుల పాదయాత్ర

అశ్వాపురం: సీఎం కేసీఆర్, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు గెలుపును కాంక్షిస్తూ మణుగూరుకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఏర్పుల సురేష్, గంగారపు రమేష్, యాకయ్య, నాగెల్లి గోపి, సుధాకర్, జీవన్ తదితరులు మణుగూరు నుంచి భద్రాచలం రామాలయానికి పాదయాత్ర చేపట్టారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అశ్వాపురం మండలం జగ్గారం నుంచి మండల శివారు గరిబడ్డు వరకు పాదయాత్రలో పాల్గొన్నారు. వైస్ ఎంపీపీ వీరభద్రం, నెల్లిపాక సర్పంచ్ వెంకటరమణ, ఎంపీటీసీ గాదె జయ, బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎన్నా అశోక్‌కుమార్, యువజన విభాగం మండల అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, ఈదర సత్యనారాయణ, సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, నయీం, సురేందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

భద్రాచలంటౌన్: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన మహా ధర్నాను విజయవంతం చేయాలని యుఎస్‌పీసీ నాయకులు కోరారు. భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉన్నతి శిక్షణా శిబిరాన్ని వారు మంగళవారం సందర్శించి మాట్లాడారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి బి.రాజు, మురళీమోహన్, జయబాబు, రామాచారి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏరియర్స్ చెల్లించాలి

మణుగూరురూరల్: సింగరేణి కార్మికులకు 11వ వేజ్‌బోర్డ్ ఏరియర్స్ వెంటనే చెల్లించాలని సీఐటీయూ బ్రాంచ్ కార్యదర్శి వి.వెంకటరత్నం సింగరేణి యాజమాన్యానికి డిమాండ్ చేశారు. మంగళవారం యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కోల్‌ఇండియా యాజమాన్యం సర్క్యులర్ జారీ చేసి 20 రోజులు కావస్తున్నా.. సింగరేణి యాజమాన్యం నేటి వరకు స్పందించడం లేదన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించకుంటే ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. నాయకులు టీపీఎంపీ ప్రసాద్, ఎం.లక్ష్మణరావు, విల్సన్‌రాజు, రామ్మూర్తి, నందం ఈశ్వరరావు, బిక్షపతి, సుమన్, శివకుమార్, శ్రీను, రాములు పాల్గొన్నారు.

ఎన్నాళ్లీ ఎదురుచూపులు?

- నష్టపరిహారం కోసం వరద బాధిత రైతులు పడిగాపులు
- సాయమందితే పెట్టుబడికి ఉపయోగం
- గతేడాది మొండిచేయి చూపిన ప్రభుత్వం
- ఈ సారైనా కరుణించేనా?



గోదావరి వరదలకు దెబ్బతిన్న పంట (ఫైల్)

బూర్గంపాడు: గోదారి వరదలు భద్రాచలం డివిజన్‌లోని వేలాది ఎకరాల పంటలను నీటముంచాయి. రెండునెలల రైతుల కష్టార్జితం, పెట్టుబడులు నీటి పాలయ్యాయి. జూలై నెలలో వచ్చిన గోదారి వరదలకు పంటలు పూర్తిగా దెబ్బతినడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. తిరిగి పంటల సాగుకు చేతిలో చిల్లిగవ్వ లేకపోవటంతో ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్నారు. పంటనష్టంపై కేంద్రబృందం క్షేత్రస్థాయి పరిశీలన చేసింది. వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి పంటనష్టం అంచనా వేసి నివేదికలను ప్రభుత్వానికి పంపారు. ఇప్పటికే రైతులు తిరిగి పంటల సాగు చేయడానికి అప్పుల కోసం వెతుకులాడుతున్నారు. ఈ ఏడాది వానాకాలం పంటల సాగు ఆశాజనంగా అరంభమైంది. జూన్ నెలలో పత్తి, ఇతర మెట్ట పంటలను సాగుచేశారు. సాగుకు సానుకూలంగా వర్షాలు కురవటంతో పంటలు ఏపుగా పెరిగాయి. ఈ తరుణంలో గోదావరి వరదలు రైతులను నట్టేట ముంచాయి. జూలై నెలలో వచ్చిన గోదావరి వరదలకు భద్రాచలం డివిజన్‌లోని భద్రాచలం, బూర్గంపాడు, దుమ్ముగూడెం, చర్ల, అశ్వాపురం, మణుగూరు, పినపాక మండలాల్లో సుమారు 9వేల ఎకరాల్లో పంటలు నీటమునిగాయి. 16 మండలాల్లోని 44 గ్రామాలకు చెందిన 1,402 మంది రైతులకు చెందిన 3,151 ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లు జిల్లా అధికారులు ప్రకటించారు. వరదలకు నీటమునిగిన పంటలను వ్యవసాయ, రెవెన్యూ అధికారులు పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ ఆదేశానుసారం క్షేత్రస్థాయి పరిశీలన చేసి పంటనష్టాలను అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపించారు. కేంద్రబృందం క్షేత్రస్థాయి పరిశీలన చేసి పంటనష్టంపై కేంద్రానికి నివేదిక పంపించింది. అయినప్పటికీ గోదావరి వరదలు తగ్గి నెలరోజులు కావస్తున్నా పంటనష్టం మాత్రం అందలేదు.

గత సంవత్సరమూ ఇదే తీరు..

గత ఏడాది కూడా గోదావరి వరదలకు 25 వేల ఎకరాలలో పంటనష్టం జరిగింది. పంటనష్ట అంచనాలు, లెక్కలు అంటూ ప్రభుత్వాధికారులు హడావిడి చేశారు. కానీ ప్రభుత్వం నుంచి రైతులకు రూపాయి సాయమూ అందలేదు. ఈ ఏడాది కూడా ప్రభుత్వం ఇదే ధోరణి ప్రదర్శిస్తే పంటలు సాగుచేయలేని పరిస్థితుల్లో కొందరు రైతులున్నారు.

తొలుత పంటల సాగుకే బంగారం తాకట్టు పెట్టి, ప్రైవేటు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టారు. ఇప్పుడు మళ్లీ పెట్టుబడులు పెట్టాలంటే రైతులకు కత్తిమీద సాములా మారింది. కనీసం విత్తనాలు, ఎరువులను ఉచితంగా అందిస్తే అపరాల సాగుకు రైతులు వేచిచూస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ ఆర్థిక ఇబ్బందులను గుర్తించి పరిహారంగా తక్షణసాయం అందించాలని రైతులు కోరుతున్నారు.

పరిహారం వెంటనే అందించాలి



గోదావరి వరదలకు పత్తి, వరి పూర్తిగా దెబ్బతిన్నాయి. తిరిగి వరినారు పోసుకున్నాం. ఇప్పుడు నాట్లు వేసుకునేందుకు పెట్టుబడులకు ఇబ్బంది పడుతున్నాం. ప్రభుత్వం ఎంతోకొంతైనా సాయమందిస్తే కొంత నష్టాన్ని పూడ్చుకుంటాం.

– రాసాల ముత్తయ్య, రైతు

పెట్టుబడులకు కటకట



గోదారి వరదలకు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇప్పుడు పంటల సాగు చేయాలంటే పెట్టుబడులకు ఇబ్బందులు తప్పటం లేదు. ప్రైవేటు అప్పులు కూడా దొరకటం లేదు. ప్రభుత్వం సాయమందిస్తే తప్ప పంటలు వేయలేని పరిస్థితి.

– దారం వెంకట్రామిరెడ్డి, రైతు

ఆశ్రమ పాఠశాలలో వైద్యశిబిరం



దుమ్ముగూడెం: శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్, జెడ్పీటీసీ



విద్యార్థులను పరీక్షిస్తున్న వైద్యుడు

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలోని కే రేగుబల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో డాక్టర్ పుల్లారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. 89 మంది పిల్లలకు పరీక్షలు నిర్వహించగా జలుబు, దగ్గు, అలెర్జీ వంటి వాటికి మందులు అందజేశారు. డాక్టర్ మాట్లాడుతూ.. పలు సూచనలు చేశారు. అనంతరం లక్ష్మీనగరం గ్రామంలో డ్రైడేను నిర్వహించారు. స్థానికులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌యం .ధనసరి నాగమణి, సూపర్ వైజర్ శ్యామల, లీలాకుమారి, మామిడి గంగాధర్ పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యశిబిరం

దుమ్ముగూడెం: మండలంలోని శ్రీనగర్ కాలనీ గ్రామంలో ఉచిత వైద్యశిబిరం మంగళవారం నిర్వహించారు. పంచాయతీ సర్పంచ్ జుంజురి లక్ష్మి, జెడ్పీటీసీ సీతమ్మ, కమలా రాజశేఖర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వివిధ రకాల వ్యాధులకు సంబంధించి ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో మైథిలి రామస్వరూప్, శివానంద ఆశ్రమ సభ్యులు లక్ష్మి, అన్నపూర్ణ, టీఆర్ఎస్ మండల కార్యదర్శి కనితి రాముడు, భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది, ప్రగల్లపల్లి టీఆర్ఎస్ పార్టీ నాయకులు, పంచాయతీ సెక్రటరీ రాజేశ్వరి పాల్గొన్నారు.

రేపు అంతరాలయ దర్శనం

దమ్మపేట: మండల కేంద్రంలోని శ్రీగాయత్రి ఆశ్రమంలో రేపు(గురువారం) అంతరాలయ దర్శనానికి అవకాశం కల్పించనున్నట్లు ఆశ్రమ వ్యవస్థాపకుడు మూర్తీజీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రేపు రాఖీ పౌర్ణమి సందర్భంగా, ఆశ్రమంలో గాయత్రీ అమ్మవారి అంతరాలయ దర్శనానికి విరివిగా విచ్చేయాలని భక్తులకు మూర్తిజీ విజ్ఞప్తి చేశారు. దర్శనం ఉదయం 7:30 నుంచి 11:30 వరకు మాత్రమే ఉంటుందని తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని అంతరాలయ దర్శనం చేసుకోవాలన్నారు.

చిరువ్యాపారులకు గొడుగుల అందజేత

బూర్గంపాడు: రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సారపాక పట్టణంలోని చిరు వ్యాపారులకు మంగళవారం గొడుగులు పంపిణీ చేశారు. ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఆదేశానుసారం చిరు వ్యాపారులకు ఎండ, వానల నుంచి రక్షణ కోసం వీటిని అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి షేక్ అన్వర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో బ్రెడ్లు పంపిణీ

మణుగూరురూరల్: మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో విష జ్వరాలతో బాధపడుతున్న వారికి మంగళవారం బ్రెడ్లు పంపిణీ చేశారు. ఇందుకు సోందె ప్రవీణ్ సహకరించగా, బీఆర్ఎస్ నాయకులు గుర్రం సృజన్, జక్కం రంజిత్‌కుమార్, వుల్లోజు బాబి, గుంటక యేశవ్, రావులపల్లి వెంకట్, సిరికొండ సంగీత్, శివశంకర్, డేగల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని పురోహితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు అన్నారు. పట్టణంలో ప్రచారంలో భాగంగా భద్రాద్రి బ్రహ్మణ పురోహిత సంఘం సభ్యులను మంగళవారం కలిసి రానున్న ఎన్నికల్లో తనకు కుటుంబ సమేతంగా ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. రామా వజ్జల రవికుమార్ శర్మ, నరసింహాచార్యులు, శ్రీనివాసచార్యులు, రాజేశ్వర శర్మ, పవన్‌కుమార్ శర్మ, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే భరోసా

అశ్వాపురం: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు భరోసా కల్పించేలా సంక్షేమ పథకాలు అమలవుతాయని ఆ పార్టీ నియోజకవర్గ నాయకుడు బట్టా విజయ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య ఆధ్వర్యంలో మంగళవారం అశ్వాపురం, మిట్టగూడెం గ్రామాల్లో ఇంటింటికీ..గడప గడపకూ కాంగ్రెస్ కార్యక్రమం చేపట్టి రైతు, యూత్, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌పై ప్రచారం కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జంపయ్య, సతీష్, అజయ్, రాకేష్, రాము, నవీన్, సందీప్, సాయి, భార్గవ్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు వితరణ




భద్రాచలంఅర్బన్: కిట్లను అందజేస్తున్న లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ శివప్రసాద్

భద్రాచలంఅర్బన్: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని అశోక్ నగర్ కొత్త కాలనీలో వరద బాధిత కుటుంబాలకు మంగళవారం నిత్యావసరాల కిట్లను అందజేశారు. దాదాపు 52 కుటుంబాలకు సుమారు రూ.2వేల విలువ గల నిత్యావసర సరుకులను క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సిహెచ్ వి.శివప్రసాద్, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అమృతపల్లి కోటేశ్వరావు, దారా కృష్ణారావులు అందజేశారు. క్లబ్ డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ సాతులూరు సత్యనారాయణ, కోశాధికారి శాంతయ్య, ఆర్సి రాజయ్య, భద్రాచలం క్లబ్ అధ్యక్షులు భీమవరపు వెంకటరెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ వై.సూర్యనారాయణ, చాబా లక్ష్మీనారాయణ, పరిమి సోమశేఖర్, పి.దేశప్ప, మోహన్, పితాని, సత్యనారాయణ, రంగారెడ్డి, జి.భరత్ కుమార్, నరసింహ చారి, శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.


మణుగూరురూరల్: గోదావరి వరద వల్ల నష్టపోయిన కమలాపురం, చినరాయిగూడెం, శేషగిరినగర్ గ్రామస్తులకు లయన్స్ క్లబ్ మణుగూరు ఆధ్వర్యంలో మంగళవారం నిత్యావసరాల కిట్లను పంపిణీ చేశారు. క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పీఎంజేఎఫ్ సీహెచ్ వి.శివప్రసాద్ చేతుల మీదుగా సుమారు 52మందికి ఒక్కొక్కరికి రూ.2వేల విలువ చేసే నిత్యావసర వస్తువుల కిట్లను అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు గాజుల పూర్ణచందర్‌రావు, చార్టర్ ప్రెసిడెంట్ పిళ్లారిశెట్టి హరిబాబు, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ధార కృష్ణారావు, క్యాబినేట్ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, కోశాధికారి శాంతయ్య, క్లబ్ సభ్యులు కృష్ణమోహన్, ఎం.నాగేశ్వరరావు, డి.సమ్మయ్య, మోహన్‌రావు, గాజుల రమేష్ కుమార్, ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగుభాషా దినోత్సవం


తెలుగుభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లరించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. గ్రాంధిక భాషలోనే రచనలు కొనసాగుతున్న నేపథ్యంలో గిడుగు రామ్మూర్తి పంతులు వ్యవహారిక భాషోద్యమాన్ని ప్రారంభించారని తెలిపారు. తెలుగు ఆవిష్యకతను వివరించారు. విద్యార్థులకు భాషా సంబంధిత, ఇతర రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. – సాక్షి నెట్‌వర్క్



దుమ్ముగూడెం: ధర్మవరం ప్రాథమిక పాఠశాలలో తెలుగు పద్యాలు చదువుతున్న విద్యార్థిని



అశ్వారావుపేటరూరల్: నారంవారిగూడెం పాఠశాలలో రామ్మూర్తి చిత్రపటం వద్ద నివాళులు..



బూర్గంపాడు: తెలుగు పండిట్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు భరోసా



చెక్కు అందజేస్తున్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

మణుగూరురూరల్: అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి పథకం అండగా నిలుస్తుందని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. బాలాజీనగర్ ఏరియాకుచెందిన కల్పనకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును మణుగూరులోని క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఆయన అందజేసి మాట్లాడారు. కాగా, వచ్చే ఎన్నికల్లోనూ కాంతారావు విజయం సాధించాలని కోరుతూ పగిడేరు గ్రామ బీఆర్ఎస్ నాయకులు వేర్పుల సురేష్, గంగారపు రమేష్, యాకయ్య, నాగెల్లి గోపి, యాటసుధాకర్, వేర్పుల జీవన్, బేతమళ్ల సుందర్, గారా విష్ణు, దామళ్ల దయాకర్ తదితరులు భద్రాచలం రామయ్య ఆలయానికి పాదయాత్ర ప్రారంభించారు. ఈయాత్రను క్యాంప్ కార్యాలయం వద్ద కాంతారావు ప్రారంభించారు. జెడ్పీటీసీ పోశం నరసింహారావు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, నాయకులు ముత్యంబాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, రామిరెడ్డి, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, బాబ్ జానీ, తాతారమణ, జావిద్ పాషా తదితరులు పాల్గొన్నారు. అలాగే, న్యాయవాది గరిక సంపత్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ సున్నం బాబురావు, జానంపేటకు నేతకాని కులస్తులు కాంతారావుకు టికెట్ రావడంపై సన్మానించారు. నాయకులు దినపరపు శ్రీనివాసరెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు. మరోవైపు ఎమ్మెల్యే రేగా కాంతారావు సమక్షంలో సమితిసింగారం గ్రామపంచాయతీలోని అశోక్‌నగర్, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ప్రాంతాలకు చెందిన సుమారు 30 కుటుంబాల వారు వివిధ పార్టీలను వీడి బీఆర్ఎస్ చేరారు. ఎమ్మెల్యే రేగా కాంతారావు వీరికి బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఆశావర్కర్ల నిరసన



భద్రాచలంఅర్బన్: ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు వినతిపత్రం అందిస్తున్న ఆశా వర్కర్లు

మణుగూరురూరల్: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశావర్కర్లు మంగళవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు గద్దల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఆశావర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావుకు అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఆయన.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

భద్రాచలంఅర్బన్: ఆశావర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని ఆశా వర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా శిరోమణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి జి. పద్మ మాట్లాడారు. ఆశా వర్కర్ల వేతనం రూ.18 వేలకు పెంచాలని, పనిభారం తగ్గించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ టౌన్ కోకన్వీనర్ మర్లపాటి రేణుక, సభ్యులు చిన్నక్క, భద్రమ్మ, అమ్మాజీ, సుభద్ర, అన్నపూర్ణ, నరసింహ, తులసి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు నెరవేర్చాలి

దమ్మపేట: ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ.. స్థానిక తహసీల్‌లో టీడీపీ మండల నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సీఎం ప్రకటించిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, నిరుద్యోగ భృతి, దళితులకు మూడు ఎకరాల భూమి తదితర హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. నాయకులు వలీపాషా, నాయుడు వీరాస్వామి, సుబ్బారావు పాల్గొన్నారు.

చండ్రుగొండ: బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం, ఏజెన్సీ దళితుల హక్కుల సాధన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనేక డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయ ఇన్‌చార్జ్‌కి అందించారు. ఆందోళనలో వారాధి సత్యనారాయణ, నడ్డి రవికుమార్, సీహెచ్ వెంకటేశ్వర్లు, కొదుమూరి సత్యం, జీబాలు తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్దిదారుడికీ గృహలక్ష్మి పథకాన్ని మంజూరు చేయాలని, నిర్మించిన డబుల్ ఇళ్లను తక్షణమే పంపిణీ చేయాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ కట్రం స్వామి దొర డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి, డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాయకులు నార్లపాటి శ్రీనివాసరావు, అంకోలు వెంకటేశ్వరరావు, నారా రాకేష్, ఉదయ్, సురేష్ పాల్గొన్నారు.

‘గృహలక్ష్మి’ మంజూరు చేయాలి



భద్రాచలంలో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

భద్రాచలంఅర్బన్: షరతులు లేకుండా ఖాళీ స్థలాలు ఉండి అర్హులైన ప్రతి ఒక్కరికీ గృహలక్ష్మి కింద నగదు సాయం అందించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణంలో గృహలక్ష్మి కింద 949 మంది లబ్దిదారులు దరఖాస్తు చేసుకుంటే కేవలం 50 మందిని మాత్రమే ఎంపిక చేయడాన్ని విమర్శించారు. ఈ మేరకు నిరసన వ్యక్తం చేస్తూ ఎంపీడీఓ కార్యాలయం నుంచి మండల తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రజా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, సీనియర్ అసిస్టెంట్ పుల్లయ్యకు దరఖాస్తులను అందజేశారు. సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, ఆ కమిటీ సభ్యులు ఎం.రేణుక, సున్నం గంగ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, వైవి రామారావు, నాదెళ్ల లీలావతి పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ క్రీడా దినోత్సవం



హాకీ పోటీలను ప్రారంభిస్తున్న ఐటీడీఏ ఏపీఓ దేవిడ్ రాజ్



చర్ల: క్రీడాపోటీలను పరిశీలిస్తున్న సీఆర్‌పీఎఫ్, కోబ్రా అధికారులు

దమ్మపేట: హాకీ క్రీడా దిగ్గజం ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని వేడుక చేసి జాతీయ క్రీడా దినోత్సవాన్ని మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఐటీడీఏ ఏపీఓ డేవిడ్ రాజ్ హాజరై.. పాఠశాలలో హాకీ క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు పలు క్రీడా పోటీలను నిర్వహించగా.. గెలుపొందిన వారికి ఏపీఓ చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏపీఓ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, పీడీ ప్రసాద్, క్రుష్ణారావు, రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

సీఆర్‌పీఎఫ్–కోబ్రాల మధ్య పోటీ

చర్ల: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురష్కరించుకుని సీఆర్‌పీఎఫ్ 151 బెటాలియన్ కలివేరు క్యాంపు కార్యాలయం పరిధిలోని పామేడు క్యాంపులో మంగళవారం ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. సీఆర్‌పీఎఫ్ 151 బెటాలియన్, కోబ్రా 204 బెటాలియన్ల మధ్య సాగిన ఈ పోటీలను సీఆర్‌పీఎఫ్ కుంట డీఐజీ (ఆపరేషన్స్) సునిత్ కుమార్ రాయ్, 151 బెటాలియన్ కమాండెంట్ ప్రద్యుమ్న కుమార్ సింగ్ ప్రారంభించారు. ప్రతిభ కనబరచిన జట్లకు బహుమతులను అందజేశారు. అసిస్టెంట్ కమాండెంట్ మహేష్ చంద్ మీనా, సీఆర్‌పీఎఫ్, కోబ్రా విభాగాలకు చెందిన జవాన్లు పాల్గొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయులకు సన్మానం

మణుగూరురూరల్: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు వ్యాయామ ఉపాధ్యాయులను మంగళవారం పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎంఈఓ వీరస్వామి, వ్యాయామ ఉపాధ్యాయులు పోలెబోయిన అనిల్ కుమార్, జనార్దన్, వీరన్న, కోడి ఆదినారాయణ పాల్గొన్నారు.